https://srivaddipartipadmakar.org/

శ్రీ మహాగణాధిపతయే నమః　　శ్రీ గురుభ్యోనమః　　శ్రీ మహాసరస్వత్యైనమః



పూజ్యగురువులు శ్రీ ప్రణవపీఠాధీశులు, అభినవశుక, ప్రవచననిధి

# బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురువుల

ద్వారా అందించబడిన



# శ్రీ వినాయక చతుర్థీ వ్రతవిధానం

## సిద్ధివినాయక పూజా ప్రారంభము

శ్రీ మహాగణాధిపతయే నమః | శ్రీ మహా సరస్వత్యై నమః | శ్రీ గురుభ్యో నమః | హరిః ఓం ||

శ్లో|| శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ | ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ||

శ్లో|| సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమామ్ | అస్మదాచార్య పర్యంతాం వందే గురుపరంపరామ్ ||

శ్లో|| గురవే సర్వ లోకానాం భిషజే భవ రోగిణామ్ | నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః ||

శ్లో|| జ్ఞానానందమయం దేవం నిర్మల స్ఫటికాకృతిమ్ | ఆధారం సర్వ విద్యానాం హయగ్రీవముపాస్మహే ||

శ్లో|| గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః | గురుస్సాక్షాత్ పరం బ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ||

మాతృదేవోభవ | పితృదేవోభవ |

ముఖ్యసూచన:

భక్తుల సౌకర్యార్థం వేదమంత్రములు మరియు శ్లోకములు రెండూ కూడా ఇక్కడ పొందుపరచడమైనది. వేదమంత్రములను గురుముఖతః నేర్చుకున్నవారే చదువుకోవలెను. శ్లోకాలను అందరూ చదువుకోవచ్చును.

మంత్రం: ఓం నమో మహద్భ్యో నమో అర్భకేభ్యో నమో యువభ్యో నమ ఆశినేభ్యః యజామ దేవాన్యది శక్నవామ మమాజ్యాయసశ్శం సమావృక్షిదేవాః

మంత్రం: ధ్రువంతే రాజా వరుణో ధ్రువం దేవో బృహస్పతిః ధ్రువంత ఇంద్రశ్చాగ్నిశ్చ రాష్ట్రం ధారయతాం ధ్రువమ్

మంత్రం: ఓం దేవీం వాచమ జనయంత దేవాస్తాం విశ్వరూపాః పశవో వదంతి సానోమంద్రేష మూర్జం దుహానా ధేనుర్వాగస్మాను పసుష్టుతైతు.

అయం ముహూర్త స్సుముహూర్తో అస్తు ఏతత్ సుముహూర్త కాలే సూర్యాదీనాం నవానాం గ్రహాణాం అత్యంత ఆనుకూల్య ఫలసిద్ధిరస్తు

శ్లో || అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాంగ తోఽపివా | యస్స్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ||

పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్షాయ నమః || (3 సార్లు "పుండరీకాక్ష" అనుచు తల మీద నీళ్ళు చల్లుకోవాలి)

## ఆచమనము:

1.ఓం కేశవాయ స్వాహా! 2. ఓం నారాయణాయ స్వాహా! 3. ఓం మాధవాయ స్వాహా!

**కేశవ నామములు:**

| | | |
|---|---|---|
| 4. ఓం గోవిందాయ నమః | 11. ఓం పద్మనాభాయ నమః | 18. ఓం అధోక్షజాయ నమః |
| 5. ఓం విష్ణవే నమః | 12. ఓం దామోదరాయ నమః | 19. ఓం నారసింహాయ నమః |
| 6. ఓం మధుసూదనాయ నమః | 13. ఓం సంకర్షణాయ నమః | 20. ఓం అచ్యుతాయ నమః |
| 7. ఓం త్రివిక్రమాయ నమః | 14. ఓం వాసుదేవాయ నమః | 21. ఓం జనార్దనాయ నమః |
| 8. ఓం వామనాయ నమః | 15. ఓం ప్రద్యుమ్నాయ నమః | 22. ఓం ఉపేంద్రాయ నమః |
| 9. ఓం శ్రీధరాయ నమః | 16. ఓం అనిరుద్ధాయ నమః | 23. ఓం హరయే నమః |
| 10. ఓం హృషీకేశాయ నమః | 17. ఓం పురుషోత్తమాయ నమః | 24. ఓం శ్రీ కృష్ణాయ నమః |

## ఘంటానాదము:

శ్లో|| ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రక్షసామ్ | కురు ఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్ ||

## దీపారాధనము:

మంత్రం: ఓం ఉద్దీప్యస్వ జాతవేదోపఘ్నం నిర్‌ృతిం మమ పశూగ్ శ్చమహ్యమావహ జీవనంచ దిశోదిశ

శ్లో || సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియమ్ | గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహమ్ ||

[దీపం వెలిగించి నమస్కరిస్తూ, గంధము, పుష్పము, అక్షతలు సమర్పించాలి.]

## దైవ ప్రార్థన:

శ్లో|| యశ్శివో నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా| తయోస్సంస్మరణా త్పుంసాం సర్వతో జయమంగళమ్ ||

శ్లో|| లాభస్తేషాం జయస్తేషాం కుత స్తేషాం పరాభవః| యేషామిందీవరశ్యామో హృదయస్థో జనార్దనః ||

శ్లో|| ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదామ్| లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్ ||

శ్లో|| సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థసాధికే | శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోఽస్తుతే ||

శ్రీలక్ష్మీ నారాయణాభ్యాం నమః | ఉమా మహేశ్వరాభ్యాం నమః | వాణీహిరణ్యగర్భాభ్యాం నమః | శచీపురందరాభ్యాం నమః | అరుంధతీవసిష్ఠాభ్యాం నమః | శ్రీ సీతారామాభ్యాం నమః | సర్వేభ్యో మహాజనేభ్యో బ్రాహ్మణేభ్యో వేదవిద్భ్యో నమో నమః | అయం ముహూర్త స్సుముహూర్తోఽస్తు|

## భూతోచ్చాటనము /భూశుద్ధి:

శ్లో|| ఉత్తిష్ఠంతు భూతపిశాచాః ఏతే భూమిభారకాః | ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే |

## ప్రాణాయామము:

మంత్రం: ఓం భూః | ఓం భువః | ఓగ్ం సువః | ఓం మహః | ఓం జనః | ఓం తపః | ఓగ్ం సత్యం|

ఓం తత్సవితుర్వరేణ్యం | భర్గోదేవస్య ధీమహి | ధియోయోనః ప్రచోదయాత్ || ఓమాపోజ్యోతీ రసోఽ మృతం బ్రహ్మ భూర్భువస్సువరోం ||

## సంకల్పము:

మమ ఉపాత్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేతవరాహ కల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోః దక్షిణ దిగ్భాగే...శ్రీశైలస్య...దిగ్భాగే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమాన... సంవత్సరే ... దక్షిణాయనే వర్ష ఋతౌ, భాద్రపదమాసే, శుక్లపక్షే, చతుర్థ్యాం తిథౌ... వాసరే ... నక్షత్రే ... యోగే ... కరణే ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ ... గోత్రః ... నామధేయః ధర్మపత్నీ సమేతోఽహం శ్రీమతః ... గోత్రస్య ... నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య అస్మాకం సహకుటుంబానాం క్షేమ స్థైర్య ధైర్య వీర్య విజయ అభయ ఆయుః ఆరోగ్య ఐశ్వర్య అభివృద్ధ్యర్థం, ధర్మ అర్థ కామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, సకల విద్యా ప్రాప్త్యర్థం, మనోవాంఛాఫల సిద్ధ్యర్థం, సమస్త దురితోప శాంత్యర్థం, సమస్త మంగళ అవాప్త్యర్థం, సత్సంతాన సౌభాగ్య శుభఫల అవాప్త్యర్థం, ధన కనక వస్తు వాహన సమృద్ధ్యర్థం, సర్వాభీష్ట సిద్ధ్యర్థం, సర్వ అరిష్ట నివారణార్థం, దేహగ్రస్త ఆధి వ్యాధి పీడా నివారణార్థం, సర్వకార్యేషు దిగ్విజయ సిద్ధ్యర్థం, వర్షేవర్షేప్రయుక్త వరసిద్ధివినాయక దేవతాముద్దిశ్య వరసిద్ధివినాయక దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావహనాది షోడశోపచార పూజాం కరిష్యే ||

ఆదౌ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం గణాధిపతిపూజాం కరిష్యే, తదంగ కలశారాధనం కరిష్యే. కలశం గంధ పుష్పాక్షతైరభ్యర్చ్య

శ్లో || కలశస్యముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః | మూలే తత్రస్థితో బ్రహ్మ మధ్యేమాతృగణాస్మృతాః ||
కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా | ఋగ్వేదోఽథయజుర్వేద స్సామవేదోహ్యథర్వణః |
అంగైశ్చసహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః ||

మంత్రం: ఓం ఆకలశేషుధావతి పవిత్రే పరిషిచ్యతే | ఉక్థైర్యజ్ఞేషు వర్థతే ||
ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపః పశవ ఆపోన్నమాపోమృత మాపస్సమ్రాడాపో
విరాడాపస్స్వరాడా పశ్ఛందాగ్ స్యాపో జ్యోతీగ్ ష్యాపో యజూగ్ ష్యాపస్సత్యమాప స్సర్వాదేవతా ఆపో భూర్భువస్సువరాప ఓం..

శ్లో || గంగేచ యమునే కృష్ణే, గోదావరి సరస్వతి | నర్మదే సింధు కావేర్యౌ జలేస్మిన్ సన్నిధిం కురు ||
ఆయాంతు దేవ పూజార్థం మమ దురిత క్షయకారకాః
కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య, దేవం సంప్రోక్ష్య, ఆత్మానంచ సంప్రోక్ష్య.

## పసుపు గణపతి (హరిద్రాగణపతి) పూజ:

వినాయక చతుర్థి మహా పర్వ కాలే మహా గణపతి అనుగ్రహ సిద్ధ్యర్థం హరిద్రా గణపతి పూజాం కరిష్యే || [పసుపుతో గణపతిని చేసి తమలపాకుపై ఉంచాలి.]

**ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీ మహాగణాధిపతి పూజాం చ కరిష్యే**

**శ్లో || సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః | లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ||**

**ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః | వక్రతుండః శూర్పకర్ణో హేరంబః స్కందపూర్వజః |**

**షోడశైతాని నామాని యః పఠేత్ శృణుయాదపి | విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా |**

**సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య న జాయతే ||**

మంత్రం: ఓం గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనాముపమశ్రవస్తమం |

జ్యేష్ఠరాజం_బ్రహ్మణాం బ్రహ్మణస్పత_ఆన శ్శృణ్వన్నూతిభి స్సీద_సాదనం ||

**సాంగం సాయుధం సవాహనం సశక్తి పత్నీపుత్ర పరివార సమేతం**

**అస్మిన్ బింబే శ్రీమహాగణాధిపతి మావాహయామి స్థాపయామి పూజయామి ||**

**ప్రాణప్రతిష్ఠ:**

మంత్రం: ఓం అసునీతే_పునరస్మాసు_చక్షుః_పునః ప్రాణమిహనోధేహి_భోగం జ్యోక్పశ్యేమసూర్య ముచ్చరంతమనుమతేమృడయా నస్స్వస్తి

అమృతం_వై ప్రాణా అమృతమాపః ప్రాణానేవ యథా స్థానముపహ్వయతే

**శ్లో || స్వామిన్ సర్వజగన్నాథ యావత్పూజావసానకమ్ | తావత్త్వం ప్రీతిభావేన బింబేఽస్మిన్ సన్నిధిం కురు ||**

**శ్రీ మహాగణాధిపతయే నమః | స్థిరో భవ వరదో భవ | సుముఖో భవ | సుప్రసన్నో భవ | స్థిరాసనం కురు ||**

**ధ్యానము :**

**శ్లో || వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ | నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా||**

**శ్రీమహాగణాధిపతయేనమః ధ్యాయామి. ధ్యానం సమర్పయామి.**

**శ్రీమహాగణాధిపతయేనమః ఆవాహయామి. ఆసనం సమర్పయామి.**

**శ్రీమహాగణాధిపతయేనమః పాదయోః పాద్యం సమర్పయామి.**

**శ్రీమహాగణాధిపతయేనమః హస్తయోరర్ఘ్యం సమర్పయామి.**

**శ్రీమహాగణాధిపతయేనమః ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి.**

**ఔపచారిక స్నానము:**

మంత్రం: ఓం ఆపోహిష్ఠామయోభువస్తాన ఊర్జే దధాతన మహేరణాయ చక్షసే

యోవశ్శివ తమోరసస్తస్య భాజయతేహనః ఉశతీరివమాతరః

తస్మాఅరంగమామవోయస్యక్షయాయ జిన్వథ ఆపోజన యథాచనః

**శ్రీమహాగణాధిపతయే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి, స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.**

**వస్త్రము:**

మంత్రం: ఓం అభివస్త్రాసువసనాన్యర్ షాభిధేనూ స్సుదుఘాః పూయమానః

అభిచంద్రా భర్తవేనో హిరణ్యాభ్యశ్వాన్ రథినో దేవసోమ

శ్రీమహాగణాధిపతయే నమః వస్త్రార్థం అక్షతాన్ సమర్పయామి.

## యజ్ఞోపవీతము:

మంత్రం: ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్ .

ఆయుష్యమగ్ర్యం ప్రతి ముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః .

శ్రీమహాగణాధిపతయే నమః యజ్ఞోపవీతం [అక్షతలు] సమర్పయామి.

## గంధము:

మంత్రం: ఓం గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాంకరీషిణీం .

ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియం

శ్రీమహాగణాధిపతయే నమః. శ్రీ గంధాన్ ధారయామి.

## అలంకరణము:

మంత్రం: ఆయనే తే పరాయణే దూర్వారోహంతు పుష్పిణీః

హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహాఇమే

శ్రీమహా గణాధిపతయే నమః. అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి. అక్షతైః పూజయామి. పుష్పైః పూజయామి.

ఓం సుముఖాయ నమః. ఓం ఏకదంతాయ నమః. ఓం కపిలాయ నమః.

ఓం గజకర్ణకాయ నమః. ఓం లంబోదరాయ నమః. ఓం వికటాయ నమః.

ఓం విఘ్నరాజాయ నమః. ఓం గణాధిపాయ నమః. ఓం ధూమకేతవే నమః.

ఓం గణాధ్యక్షాయ నమః. ఓం ఫాలచంద్రాయ నమః. ఓం గజాననాయ నమః.

ఓం వక్రతుండాయ నమః. ఓం శూర్పకర్ణాయ నమః. ఓం హేరంబాయ నమః.

ఓం స్కంద పూర్వజాయ నమః. ఓం శ్రీ మహాగణాధిపతయే నమః. నానావిధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి.

## ధూపము:

శ్లో || దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరమ్ | ధూపం గృహాణ దేవేశ సర్వదేవ నమస్కృత ||

శ్రీ మహాగణాధిపతయే నమః. ధూపమాఘ్రాపయామి

## దీపము:

శ్లో || సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియమ్ | గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహమ్ ||

భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే | త్రాహిమాం నరకాద్ఘోరాత్ దివ్యజ్యోతిర్నమోస్తుతే ||

శ్రీ మహాగణాధిపతయే నమః దీపం దర్శయామి... శ్రీ మహాగణాధిపతయే నమః... ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి...

## నైవేద్యము:

మంత్రం: ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం సత్యంత్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతో పస్తరణమసి

ఓం ప్రాణాయస్వాహా ఓం అపానాయస్వాహా ఓం వ్యానాయ స్వాహా

ఓం ఉదానాయ స్వాహా ఓం సమానాయ స్వాహా మధ్యే మధ్యే పానీయం సమర్పయామి

అమృతాపి ధానమసి.

శ్లో || అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపివా | యస్స్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ||

పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్షాయ నమః ||

ఉత్తరాపోశనం సమర్పయామి. హస్తౌ ప్రక్షాళయామి. పాదౌ ప్రక్షాళయామి. శుద్ధ ఆచమనీయం సమర్పయామి...

శ్రీ మహాగణాధిపతయే నమః...గుడ సహిత మధుర ఫలం నివేదయామి...

## తాంబూలము:

శ్లో || పూగీఫలైస్స కర్పూరైర్నాగవల్లీ దళైర్యుతమ్ | ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ||

శ్రీ మహాగణాధిపతయేనమః తాంబూలం సమర్పయామి. తాంబూల చర్వణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

## కర్పూర నీరాజనము:

మంత్రం: ఓం సమ్రాజంచవిరాజంచాభి శ్రీర్యాచనోగృహే లక్ష్మీరాష్ట్రస్యయాముఖేతయా మాసగ్ం సృజామసి.

శ్లో || మంగళం విఘ్నరాజాయ మంగళం హరసూనవే |

మంగళం శూర్పకర్ణాయ ఏకదంతాయ మంగళమ్ ||

శ్రీ మహాగణాధిపతయేనమః. కర్పూర ఆనంద మంగళ దివ్యనీరాజనం దర్శయామి.

నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

## మంత్ర పుష్పము:

శ్లో || సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః | లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ||

ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః | వక్రతుండ శ్శూర్పకర్ణోహేరంబస్కంద పూర్వజః ||

షోడశైతాని నామాని యః పఠేచ్ఛృణుయాదపి. విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమేతథా.

సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే.

మంత్రం: ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి తన్నోదంతిః ప్రచోదయాత్

శ్రీ మహాగణాధిపతయే నమః. దివ్యసువర్ణ మంత్రపుష్పం సమర్పయామి...

## ప్రదక్షిణము:

శ్లో || యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ | తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ||

పాపోఽహం పాపకర్మాఽహం పాపాత్మా పాపసంభవః | త్రాహి మాం కృపయా దేవ శరణాగతవత్సల ||

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ. తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష గణాధిప..

శ్రీ మహాగణాధిపతయే నమః . ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి..

పునః పూజాం కరిష్యే

ఛత్రమాచ్ఛాదయామి. చామరాభ్యాం వీజయామి. నృత్యం దర్శయామి. గీతం శ్రావయామి.

ఆందోళికానారోహయామి. అశ్వానారోహయామి. గజానారోహయామి.

సమస్త రాజోపచార, దేవోపచార, భక్త్యుపచార, శక్త్యుపచార, మంత్రోపచార, తంత్రోపచార పూజాః సమర్పయామి

శ్లో || యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు | న్యూనం సంపూర్ణతాం యాతిసద్యో వందే గణాధిపం ||

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప | యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తు తే ||

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయా భగవాన్ సర్వాత్మకః శ్రీమహాగణాధిపతి సుప్రీతస్సుప్రసన్నో వరదోభూత్వా,

ఉత్తరే శుభకర్మణ్యవిఘ్నమస్తు ఇతి భవంతో బ్రువంతు | ఉత్తరే శుభకర్మణి అవిఘ్నమస్తు ||

పుష్పాక్షత ప్రసాదము:

మంత్రం: ఓం సహస్రపరమా దేవీశతమూలా శతాంకురా | సర్వగ్ం హరతు మేపాపం దూర్వాదుస్స్వప్న నాశనీ ||

శ్రీ మహాగణపతి ప్రసాదం శిరసా గృహ్ణామి ||

ఉద్వాసనము:

మంత్రం: ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ తేహనాకం మహిమానస్సచంతే యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః

శ్లో || గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థానం పరమేశ్వర | యత్ర బ్రహ్మాదయో దేవాస్తత్ర గచ్ఛ గణాధిప ||

శ్రీ మహాగణాధిపతయే నమః యథాస్థానం ప్రవేశయామి || శోభనార్థే క్షేమాయ పునరాగమనాయ చ ||

ఓం శాంతిః శాంతిః శాంతిః ||

## గణపతి పూజా ప్రారంభము – పునః సంకల్పము : (గణపతి విగ్రహానికి పూజ)

పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ, అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థైర్య విజయాయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం ధర్మార్థకామమోక్ష చతుర్విధ పురుషార్థ ఫల సిద్ధ్యర్థం, సత్సంతాన సౌభాగ్య ఫలావాప్త్యర్థం, శ్రీ వరసిద్ధివినాయక దేవతాముద్దిశ్య వరసిద్ధివినాయక దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావహనాది షొడశోపచార పూజాం కరిష్యే |

శ్రీ వరసిద్ధి వినాయకస్వామినమావాహయామి, స్థాపయామి, పూజయామి.

తతః ప్రాణప్రతిష్ఠాపనం కరిష్యే

మంత్రం: ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణమిహనోధేహి భోగం |

జ్యోక్పశ్యేమసూర్య ముచ్చరంతమనుమతేమృడయా నస్స్వస్తి |

అమృతం వై ప్రాణా అమృతమాపః ప్రాణానేవ యథా స్థానముపహ్వయతే ||

శ్లో || స్వామిన్ సర్వగణాధ్యక్ష యావత్పూజావసానకమ్ | తావత్త్వం ప్రీతిభావేన కలశే సన్నిధిం కురు ||

శ్రీ వర సిద్ధి వినాయక స్వామినే నమః ఆవాహయామి స్థాపయామి పూజయామి || శ్రీ సాంగ సపరివార వర సిద్ధి వినాయక స్వామినే నమః స్థిరోభవ, వరదోభవ, సుముఖోభవ, సుప్రసన్నో భవ, స్థిరాసనం కురు ||

అథ ధ్యానం:

శ్లో|| ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజమ్ | పాశాంకుశధరం దేవం ధ్యాయేత్ సిద్ధివినాయకమ్ ||

వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ | నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ||

శ్రీ మహాగణపతిం ధ్యాయామి || ధ్యానం సమర్పయామి |

శ్లో|| అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర | అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణసురపూజిత ||

శ్రీ మహాగణపతిం ఆవాహయామి | ఆవాహనార్థం అక్షతాన్ సమర్పయామి ||

శ్లో|| అనేక రత్న ఖచితం ముక్తామణి విభూషితమ్ | రత్న సింహాసనం చారు గణేశ ప్రతిగృహ్యతామ్ ||

శ్రీ మహాగణాధిపతయే నమః | ఆసనం సమర్పయామి ||

శ్లో|| గౌరీపుత్ర నమస్తేఽస్తు దూర్వాపద్మాది సంయుతమ్ | భక్త్యా పాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన ||

శ్రీ మహాగణాధిపతయే నమః | పాదయోః పాద్యం సమర్పయామి ||

శ్లో|| సిద్ధార్థ యవదూర్వాభిః గంధ పుష్పాక్షతైర్యుతమ్ | తిల పుష్ప సమాయుక్తం గృహాణార్ఘ్యం గజానన ||

శ్రీ మహాగణాధిపతయే నమః | హస్తయోః అర్ఘ్యం సమర్పయామి ||

శ్లో|| కర్పూరాగరు పుష్పైశ్చ వాసితం విమలం జలమ్ | భక్త్యాదత్తం మయాదేవ కురుష్వాచమనం ప్రభో ||

శ్రీ మహాగణాధిపతయే నమః | ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి ||

శ్లో || దధ్యాజ్య మధుసంయుక్తం మధుపర్కం మయాహృతమ్ | గృహాణ సర్వలోకేశ గజవక్త్ర నమోఽస్తు తే ||

శ్రీ మహాగణాధిపతయే నమః | మధుపర్కం సమర్పయామి ||

11 సార్లు "గం గణపతయే నమః" అనుకుంటూ ఈ క్రింది మంత్రముతో అభిషేకము చేయవచ్చు.

శ్లో || మధ్వాజ్య శర్కరాయుక్తం దధి క్షీర సమన్వితమ్ | పంచామృతం గృహాణేదం భక్తానామిష్టదాయక ||

మంత్రం: ఓం నమో వ్రాతపతయే నమో గణపతయే నమః ప్రమథపతయే నమస్తేఽస్తు ||

లంబోదరాయ ఏకదంతాయ విఘ్నవినాశినే శివసుతాయ వరద మూర్తయే నమః ||

(శ్రీ సూక్తం, పురుష సూక్తం వచ్చిన వారు అవి పఠిస్తూ అభిషేకం చేసుకొనవచ్చును.)

శ్రీ మహాగణాధిపతయే నమః పంచామృత స్నానం సమర్పయామి | (ఇచ్చట పాలు, పెరుగు, పండ్లరసము మున్నగు వానితో కూడా అభిషేకము శాస్త్రోక్త విధానముగా చేసికొనవచ్చును).

శ్రీ మహాగణాధిపతయే నమః | పంచామృతస్నానం సమర్పయామి ||

శ్లో || గంగాది పుణ్యపానీయైః గంధ పుష్పాక్షతైర్యుతైః |

స్నానం కురుష్వ భగవన్ ఉమాపుత్ర నమోఽస్తు తే ||

శ్రీ మహాగణాధిపతయే నమః | శుద్ధోదకస్నానం సమర్పయామి ||

శ్లో || రక్తవస్త్రద్వయం దేవ రాజరాజాది పూజిత |

భక్త్యాదత్తం గృహాణేదం భగవన్ హరనందన ||

శ్రీ మహాగణాధిపతయే నమః | వస్త్రయుగ్మం సమర్పయామి ||

శ్లో || రాజతం బ్రహ్మసూత్రం చ కాంచనంచోత్తరీయకమ్ |

గృహాణ చారు సర్వజ్ఞ భక్తానామిష్టదాయక ||

శ్రీ మహాగణాధిపతయే నమః | యజ్ఞోపవీతం సమర్పయామి ||

శ్లో || చందనాగరు కర్పూర కస్తూరీ కుంకుమాన్వితమ్ |

విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ||

శ్రీ మహాగణాధిపతయే నమః | శ్రీ గంధాన్ ధారయామి ||

శ్లో || అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్ |

హరిద్రా చూర్ణ సంయుక్తాన్ సంగృహాణ గణాధిప ||

శ్రీ మహాగణాధిపతయే నమః | అక్షతాన్ సమర్పయామి ||

శ్లో || సుగంధానిచ పుష్పాణి జాజీకుంద ముఖానిచ |

ఏకవింశతి సంఖ్యాణి గృహాణ గణనాయక ||

శ్రీ మహాగణాధిపతయే నమః | పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి ||

## అథ అంగపూజ [ఇప్పుడు వినాయకుని అవయవాలకు పూజ]

ఓం పార్వతీనందనాయ నమః | పాదౌ పూజయామి (పాదములకు) |

ఓం గణేశాయ నమః | గుల్ఫౌ పూజయామి (చీలమండలకు) |

ఓం జగద్ధాత్రే నమః | జంఘే పూజయామి (మోకాలుక్రింద) |

ఓం జగద్వల్లభాయ నమః | జానునీ పూజయామి (మోకాలు చిప్ప) |

ఓం ఉమాపుత్రాయ నమః | ఊరూ పూజయామి (తొడలకు) |

ఓం వికటాయ నమః | కటిం పూజయామి (నడుమును పూజింపవలెను) |

ఓం గుహాగ్రజాయ నమః | గుహ్యం పూజయామి (మర్మ స్థానములను) |

ఓం మహత్తమాయ నమః | మేఢ్రం పూజయామి (మర్మావయవ స్థానములకు పూజ)

ఓం నాథాయ నమః | నాభిం పూజయామి (బొడ్డును) |

ఓం ఉత్తమాయ నమః | ఉదరం పూజయామి (పొట్టను) |

ఓం వినాయకాయనమః | వక్షఃస్థలం పూజయామి (ఛాతిని) |

ఓం పాశచ్ఛిదేనమః | పార్శ్వే పూజయామి (పక్కలను) |

ఓం హేరంబాయ నమః | హృదయం పూజయామి (హృదయము) |

ఓం కపిలాయనమః | కంఠం పూజయామి (కంఠమును) |

ఓం స్కందాగ్రజాయ నమః | స్కంధౌ పూజయామి (భుజములను) |

ఓం హరసుతాయ నమః | హస్తాన్ పూజయామి (చేతులను) |

ఓం బ్రహ్మచారిణే నమః | బాహూన్ పూజయామి (బాహువులను) |

ఓం సుముఖాయ నమః | ముఖం పూజయామి (ముఖమును) |

ఓం ఏకదంతాయ నమః | దంతౌ పూజయామి (దంతములను) |

ఓం విఘ్ననేత్రే నమః | నేత్రే పూజయామి (కన్నులను) |

ఓం శూర్పకర్ణాయనమః | కర్ణౌ పూజయామి (చెవులను) |

ఓం ఫాలచంద్రాయనమః | ఫాలం పూజయామి (నుదురును) |

ఓం నాగాభరణాయనమః | నాసికాం పూజయామి (ముక్కును) |

ఓం చిరంతనాయ నమః | చుబుకం పూజయామి (గడ్డము క్రింది భాగమును) |

ఓం స్థూలోష్ఠాయ నమః | ఓష్ఠౌ పూజయామి (పై పెదవిని) |

ఓం గళన్మదాయ నమః | గండౌ పూజయామి (గండమును) |

ఓం కపిలాయ నమః | కచం పూజయామి (శిరస్సుపై రోమములున్న భాగమును) |

ఓం శివప్రియాయై నమః | శిరః పూజయామి (శిరస్సును) |

ఓం సర్వమంగళాసుతాయ నమః | సర్వాణ్యంగాని పూజయామి (సర్వ అవయవములను)

వినాయకుడికి భల్లాలకఫలాని (జీడిపప్పు) అంటే ఇష్టము. కావున నివేదనలో ఇది ఉండేలా చూసుకోవడం శ్రేష్ఠం.

## ఏకవింశతి పత్ర పూజ – 21 పత్రములతో (ఆకులతో) పూజ

పత్రం = పత్రమును అని అర్థము. పత్రం పూజయామి అంటే పత్రమును పూజిస్తున్నామని అర్థము.

కావున పత్రైః పూజయామి లేదా పత్రం సమర్పయామి అనాలి.

ఓం సుముఖాయనమః | మాచీపత్రం సమర్పయామి (మాచీపత్రం)

ఓం గణాధిపాయనమః | బృహతీపత్రం సమర్పయామి (వాకుడు)

ఓం ఉమాపుత్రాయనమః | బిల్వపత్రం సమర్పయామి (మారేడు)

ఓం గజాననాయనమః | దూర్వాయుగ్మం సమర్పయామి (గరికలు)

ఓం హరసూనవేనమః | ధత్తూరపత్రం సమర్పయామి (ఉమ్మెత్త)

ఓం లంబోదరాయనమః | బదరీపత్రం సమర్పయామి (రేగు)

ఓం గుహాగ్రజాయ నమః | అపామార్గపత్రం సమర్పయామి (ఉత్తరేణి)

ఓం గజకర్ణాయనమః | జంబూపత్రం సమర్పయామి (నేరేడు)

ఓం ఏకదంతాయనమః | చూతపత్రం సమర్పయామి (మామిడి)

ఓం వికటాయనమః | విష్ణుక్రాంత పత్రం సమర్పయామి (విష్ణుక్రాంత)

ఓం భిన్నదంతాయనమః | దాడిమీపత్రం సమర్పయామి (దానిమ్మ)

ఓం వటవేనమః | దేవదారుపత్రం సమర్పయామి (దేవదారు)

ఓం సర్వేశ్వరాయనమః | కరవీరపత్రం సమర్పయామి (గన్నేరు)

ఓం ఫాలచంద్రాయనమః | సింధువారపత్రం సమర్పయామి (వావిలి)

ఓం హేరంబాయనమః | జాతీపత్రం సమర్పయామి (జాజి)

ఓం శూర్పకర్ణాయనమః | గండకీపత్రం సమర్పయామి (ఏనుగు ఆకు)

ఓం సురాగ్రజాయనమః | శమీపత్రం సమర్పయామి (జమ్మి)

ఓం ఇభవక్త్రాయనమః | అశ్వత్థపత్రం సమర్పయామి (రావి)

ఓం వినాయకాయనమః | అర్జునపత్రం సమర్పయామి (మద్ది)

ఓం సురసేవితాయనమః | అర్కపత్రం సమర్పయామి (తెల్లజిల్లేడు)

ఓం కపిలాయనమః | మరువకపత్రం సమర్పయామి (మరువం)

శ్రీ గణేశ్వరాయనమః ఏకవింశతి పత్రాణి సమర్పయామి

**అష్టోత్తర శతనామావళి పూజా విశేషము:** భయంకరమైన తీవ్రమైన రోగాలను పోగొడుతుంది. సూర్యకాంతుడనే రాజుగారికి కుష్ఠరోగం వచ్చింది. ఆయన భార్య సుధర్మాదేవి, వారిరువురూ చ్యవన మహర్షి దగ్గరికి వెళ్లారు. చ్యవనుడు తన తండ్రి భృగువు దగ్గరికి తీసుకెళ్లాడు. గణేశ పురాణం వింటే కుష్ఠరోగం తగ్గుతుంది. పురాణం వినడానికి ఆరోగ్యం సహకరించాలి. దానికోసం ముందుగా భృగువు గణపతిని అష్టోత్తర శతనామాలతో పూజించాడు. అందుకని భృగుమహర్షి అష్టోత్తరశతనామపూజ చేసి పూజాజలం రాజు గారి మీద చల్లాడు. ఆ రోగం బయటకు వచ్చింది. దాన్ని మామిడిచెట్టులో పెట్టినట్లుగా గణేశపురాణంలో ఉన్నది. అప్పుడు రాజు తన రోగం మామిడి చెట్టునకు అప్పగించి, గణేశపురాణం విని, రోగం నుండి పూర్తిగా విముక్తుడయ్యాడు.

## అష్టోత్తర శతనామ పూజ

ఓం గజాననాయ నమః |

ఓం గణాధ్యక్షాయ నమః |

ఓం విఘ్నరాజాయ నమః |

ఓం వినాయకాయ నమః |

ఓం ద్వైమాతురాయ నమః |

ఓం ద్విముఖాయ నమః |

ఓం ప్రముఖాయ నమః |

ఓం సుముఖాయ నమః |

ఓం కృతినే నమః |

ఓం సుప్రదీపాయ నమః | 10

ఓం సుఖనిధయే నమః |

ఓం సురాధ్యక్షాయ నమః |

ఓం మంగళస్వరూపాయ నమః |

ఓం ప్రమథాయ నమః |

ఓం ప్రథమాయ నమః |

ఓం ప్రాజ్ఞాయ నమః |

ఓం విఘ్నకర్త్రే నమః |

ఓం విఘ్నహంత్రే నమః |

ఓం విశ్వనేత్రే నమః |

ఓం విరాట్పతయే నమః | 20

ఓం శ్రీపతయే నమః |

ఓం వాక్పతయే నమః |

ఓం పురాణపురుషాయ నమః |

ఓం పూష్ణే నమః |

ఓం పుష్కరోక్షిప్తహరణాయ నమః |

ఓం అగ్రగణ్యాయ నమః |

ఓం అగ్రపూజ్యాయ నమః |

ఓం అగ్రగామినే నమః |

ఓం భక్తనిధయే నమః |

ఓం శృంగారిణే నమః | 30

ఓం ఆశ్రితవత్సలాయ నమః |

ఓం మంత్రకృతే నమః |

ఓం చామీకరప్రభాయ నమః |

ఓం సర్వాయ నమః |

ఓం సర్వోపన్యాసాయ నమః |

ఓం సర్వకర్త్రే నమః |

ఓం సర్వనేత్రాయ నమః |

ఓం సర్వసిద్ధిప్రదాయ నమః |

ఓం సర్వసిద్ధయే నమః |

ఓం పంచహస్తాయ నమః | 40

ఓం పార్వతీనందనాయ నమః |

ఓం ప్రభవే నమః |

ఓం కుమారగురవే నమః |

ఓం సురారిఘ్నాయ నమః |

ఓం మహాగణపతయే నమః |

ఓం మాన్యాయ నమః |

ఓం మహాకాలాయ నమః |

ఓం మహాబలాయ నమః |

ఓం హేరంబాయ నమః |

ఓం లంబజఠరాయ నమః | 50

ఓం హ్రస్వగ్రీవాయ నమః |

ఓం మహేశాయ నమః |

ఓం దివ్యాంగాయ నమః |

ఓం మణికింకిణీ మేఖలాయ నమః |

ఓం సమస్తదేవతామూర్తయే నమః |

ఓం అక్షోభ్యాయ నమః |

ఓం కుంజరాసుర భంజనాయ నమః |

ఓం ప్రమోదాయ నమః |

ఓం మహోదరాయ నమః |

ఓం మదోత్కటాయ నమః | 60

ఓం మహావీరాయ నమః |

ఓం మంత్రిణే నమః |

ఓం విష్ణుప్రియాయ నమః |

ఓం భక్తజీవితాయ నమః |

ఓం జితమన్మథాయ నమః |

ఓం ఐశ్వర్యకారణాయ నమః |

ఓం జయినే నమః |

ఓం యక్షకిన్నరసేవితాయ నమః |

ఓం గంగాసుతాయ నమః |

ఓం గణాధీశాయ నమః | 70

ఓం గంభీరనినదాయ నమః |
ఓం వటవే నమః |
ఓం అభీష్ట వరదాయ నమః |
ఓం జ్యోతిషే నమః |
ఓం శివప్రియాయ నమః |
ఓం శీఘ్రకారిణే నమః |
ఓం శాశ్వతాయ నమః |
ఓం భవాయ నమః |
ఓం బలోత్థితాయ నమః |
ఓం భవాత్మజాయ నమః | 80
ఓం బ్రహ్మవిద్యాదిధారిణే నమః |
ఓం జిష్ణవే నమః |
ఓం సహిష్ణవే నమః |
ఓం సతతోత్థితాయ నమః |
ఓం విఘాతకారిణే నమః |
ఓం విశ్వదృశే నమః |
ఓం విశ్వరక్షాకృతే నమః |
ఓం భావగమ్యాయ నమః |
ఓం మంగళప్రదాయ నమః |
ఓం అవ్యక్తాయ నమః | 90
ఓం అప్రాకృత పరాక్రమాయ నమః |
ఓం సత్య ధర్మిణే నమః |
ఓం సఖ్యై నమః |
ఓం సరసాంబు నిధయే నమః |
ఓం మోదక ప్రియాయ నమః |
ఓం కాంతిమతే నమః |
ఓం ధృతిమతే నమః |
ఓం కామినే నమః |
ఓం కపిత్థ ఫల ప్రియాయ నమః |
ఓం బ్రహ్మచారిణే నమః | 100
ఓం బ్రహ్మరూపిణే నమః |
ఓం కల్యాణగురవే నమః |
ఓం ఉన్మత్తవేషాయ నమః |
ఓం వరజితే నమః |
ఓం సమస్తజగదాధారాయ నమః |
ఓం సర్వైశ్వర్యప్రదాయ నమః |
ఓం ఆక్రాంతచిదచిత్ప్రభవే నమః |
ఓం శ్రీవిఘ్నేశ్వరాయ నమః | 108

అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి || నానావిధపత్రపుష్పాణి సమర్పయామి ||

శ్లో || దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరమ్ |
ధూపం దాస్యామి వరద గృహాణ త్వం గజానన ||

శ్రీ మహాగణాధిపతయే నమః | ధూపం సమర్పయామి ||

శ్లో || సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియమ్ |
గృహాణ మంగళం దీపం ఈశపుత్ర నమోఽస్తు తే ||

శ్రీ మహాగణాధిపతయే నమః | దీపం దర్శయామి ||

ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి |

మంత్రం: ఓం భూర్భువస్సువః | తత్సవితుర్వరేణ్యం | భర్గో దేవస్యధీమహి | ధియోయోనః ప్రచోదయాత్ ||

ఓం సత్యంత్వర్తేన పరిషించామి | అమృతమస్తు | అమృతో పస్తరణమసి ||

ఓం ప్రాణాయస్వాహా | ఓం అపానాయస్వాహా | ఓం వ్యానాయ స్వాహా |

ఓం ఉదానాయ స్వాహా | ఓం సమానాయ స్వాహా || మధ్యే మధ్యే పానీయం సమర్పయామి |

అమృతాపి ధానమసి | ఉత్తరాపోశనం సమర్పయామి | హస్తౌ ప్రక్షాళయామి | పాదౌ ప్రక్షాళయామి | శుద్ధ ఆచమనీయం సమర్పయామి ||

శ్లో || అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోஉపివా | యస్స్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ||

పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్షాయ నమః ||

శ్రీ మహాగణాధిపతయే నమః | మహా నైవేద్యం సమర్పయామి ||

శ్లో || పూగీఫలైస్స కర్పూరైర్నాగవల్లీ దళైర్యుతమ్ |

ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ||

శ్రీ మహాగణాధిపతయే నమః | తాంబూలం సమర్పయామి | తాంబూల చర్వణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి

శ్లో || నీరాజనం గృహాణేదం పంచవర్తి సమన్వితమ్ | తేజోరాశి మయం దత్తం గృహాణ త్వం సురేశ్వర ||

శ్రీ మహాగణాధిపతయే నమః | కర్పూర నీరాజనం దర్శయామి | నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి ||

శ్లో || యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ | తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ||

పాపోஉహం పాపకర్మాஉహం పాపాత్మా పాపసంభవః | త్రాహి మాం కృపయా దేవ శరణాగతవత్సల ||

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ. తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష గణాధిప...

శ్రీ మహాగణపతయే నమః | ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి

శ్లో || అగజానన పద్మార్కం గజానన మహర్నిశమ్ | అనేకదం తం భక్తానాం ఏకదంతముపాస్మహే ||

శ్రీ మహాగణపతయే నమః | సాష్టాంగ నమస్కారాన్ సమర్పయామి

శ్లో || ప్రసీద దేవదేవేశ ప్రసీద గణనాయక | ఈప్సితం మే వరం దేహి పరత్ర చ పరాంగతిమ్ ||

శ్రీ మహాగణపతయే నమః | ప్రార్థన నమస్కారాన్ సమర్పయామి

శ్లో|| మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దన | యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తు తే ||

అనయా ధ్యాన, ఆవాహనాది షోడశోపచారపూజయా చ భగవాన్ సర్వాత్మకః శ్రీ మహాగణపతి స్వామిన సుప్రీతో

వరదోభవతు. శ్రీ విఘ్నేశ్వర ప్రసాదం శిరసా గృహ్ణామి.

ఇలా అని విఘ్నేశ్వరుని పూజించిన అక్షతలు శిరస్సున వేసుకోవాలి.

## వినాయక చతుర్థీ వ్రత కథా ప్రారంభము

## బ్రహ్మదేవుడు స్వయంగా చెప్పిన కథ

విఘ్నేశ్వరుడు అనేక కల్పాలలో, అనేక రూపాల్లో అవతరించాడు. ఒకటి కాదు, రెండు కాదు కొన్ని కోట్ల సార్లు అవతరించాడు.

శ్లో || కల్పభేదాత్ గణేశస్యజనిః ప్రోక్తావిధేః పురా | శనిదృష్టం శిరశ్ఛిన్నం సంచితం గజమాననమ్ || శి.పు.గ.ఖం.అ-13,శ్లో-5

ఒకప్పుడు గణపతి విష్ణుస్వరూపుడై పుట్టాడు. పార్వతీదేవి తనకు పిల్లలు పుట్టాలని ఒక వ్రతం చేసింది. దానికి పుత్రక వ్రతం లేక నందా వ్రతం అని పేరు. ఆ వ్రతం చేయగానే స్వయంగా విష్ణువు వచ్చి ఆమె ఆతిథ్యం స్వీకరించి ఆమెకు కొడుకుగా మారిపోయాడు. అప్పటి నుంచి విఘ్నేశ్వరుడ్ని విష్ణువు అని కూడా పిలవడం మొదలు పెట్టారు. శుక్లాంబర ధరం విష్ణుం అనడం వెనుక ఈ కథ ఉంది. ఇది బ్రహ్మవైవర్త పురాణంలో ఉంటుంది. ఆ తర్వాత ఆయన్ని శని చూసాడు, తల పగిలిపోయింది. గజముఖం ఆయనకు అతికించారు. ఇది ఒక కల్పంలో కథ.

శ్లో || ఇదానీం శ్వేత కల్పోక్తా గణేశోత్పత్తిరుచ్యతే | యత్రచ్ఛిన్నం శిరస్తస్య శివేన చ కృపాళునా || శి.పు.గ.ఖం.అ-13,శ్లో.6

ఒకసారి పార్వతీదేవి అంతఃపురంలోని స్నానగృహంలో స్నానం చేస్తూ, ఎవరినీ లోపలికి రానీయవద్దని నందీశ్వరుని కాపలా పెట్టింది. అంతలో శివుడు రాగా, ఆయన తన యజమాని కావడంతో నందీశ్వరుడు అడ్డుకోలేక లోపలికి అనుమతించాడు. దీనికి పార్వతీదేవికి ఆగ్రహం కలిగింది. "నందీశ్వరుడు శివుని సేవకుడు కాబట్టి ఆయన మాట విన్నాడు. నాకు కూడా నా మాట మాత్రమే వినే ఒక సేవకుడు, ఒక పుత్రుడు ఉండాలి" అని సంకల్పించింది. ఆ సమయంలో మానవలక్షణం వల్ల ఆమె శరీరంపై ఏర్పడిన మట్టితో ఒక పురుషుణ్ణి సృష్టించింది.

శ్లో || విచార్యేతి చ సా దేవీ వపుషో మల సంభవమ్ | పురుషం నిర్మమౌ సాతు సర్వలక్షణసంయుతమ్ || శి.పు.గ.ఖం.అ-13,శ్లో.20

(వపుషః = శరీరం యొక్క, మల= మట్టినుండి, సంభవం =పుట్టినటువంటి, అమ్మవారి శరీరంపై ఉన్న మట్టినుండి పుట్టాడు, కాబట్టే మట్టి విగ్రహం పెట్టి పూజించాలి అని బ్రహ్మదిదేవతలు భావించి మట్టి విగ్రహం తయారుచేసి పూజించడం ప్రారంభించారు.)

పార్వతీదేవి సృష్టించిన బాలుడు తెల్లగా, బొద్దుగా, నల్లని గిరజాల జుట్టుతో ఎంతో ముద్దుగా ఉన్నాడు. అమ్మవారు ఆ బాలునికి ఒక దండం ఇచ్చి, "ఈ గుమ్మం దగ్గర కాపలా ఉండు. ఎవ్వరినీ లోపలికి రానివ్వకు" అని ఆజ్ఞాపించింది. కొద్దిసేపటికి శివుడు తన ప్రమథగణాలతో వచ్చి లోపలికి వెళ్లబోతుండగా, "మా అమ్మ ఎవరినీ లోపలికి పంపవద్దని చెప్పింది" అంటూ బాలుడు దండం అడ్డుపెట్టాడు. శివుడు ముందుగా ప్రమథగణాలను పంపగా, బాలుడు వారిని దండించాడు. తరువాత నందీశ్వరుడు వచ్చినా, అతని రెండు కొమ్ములు విరగకొట్టాడు. ఆశ్చర్యంతో శివుడే వచ్చి, "లోపల ఉన్న మీ అమ్మ, నా భార్య " అని చెప్పినా, “మా అమ్మ ఆజ్ఞే నాకు శిరోధార్యం” అంటూ బాలుడు వెనక్కి తగ్గకుండా శివుడితోనే ఘోర యుద్ధం చేసాడు. చివరకు, తన లీలలో భాగంగా శివుడు ఆగ్రహంతో శూలాన్ని ప్రయోగించగా, ఆ దెబ్బకు బాలుని తల తెగి అదృశ్యమైంది. అంతలో బయటకు వచ్చిన పార్వతీదేవి ఆ దృశ్యం చూసి ఆగ్రహంతో కాళీరూపం ధరించి లోకాలనే నాశనం చేయడానికి సిద్ధపడింది. శివుడు ఆమెను శాంతింపజేస్తూ, "నీ కుమారుడిని తిరిగి బ్రతికిస్తాను; నువ్వు మాత్రం లోకాలను నాశనం చేయవద్దు" అని ప్రార్థించాడు. ఆమె శాంతించగా, ఉత్తరదిక్కున తల పెట్టుకొని పడుకున్న మొదటి ప్రాణి తలను తీసుకువచ్చి అతనికి అమర్చాలని శివుడు ఆదేశించాడు.

శివుని ఆజ్ఞ ప్రకారం ఉత్తరదిక్కున తల పెట్టుకొని ఉన్న మొదటి ప్రాణి అయిన ఐరావతం తలను తీసుకువచ్చి ఆ బాలునికి అమర్చారు. దీనికి ఒక కారణం కూడా ఉంది. ఒకసారి దుర్వాస మహర్షి వైకుంఠంలో శ్రీమహావిష్ణువును పూలదండతో పూజించగా, విష్ణువు ఆ దండను ప్రసాదంగా ఆయనకు ఇచ్చాడు. దుర్వాసుడు ఆ విష్ణు నిర్మాల్యాన్ని ఇంద్రునికి అందించగా, ఇంద్రుడు అహంకారంతో దానిని ఐరావతంపై విసిరేసాడు. వెంటనే ఐరావతం అదృశ్యమైంది. అప్పుడు దూర్వాసుడు, "విష్ణు నిర్మాల్యాన్ని అవమానించిన నీవు ఐశ్వర్యాన్ని కోల్పోతావు. ఈ ఐరావతమే భవిష్యత్తులో వినాయకునికి శిరస్సుగా మారి ప్రథమపూజలు అందుకుంటుంది" అని శపించాడు. ఆ శాపఫలంగానే ఐరావతం తలను గణపతికి అమర్చగా, ఆయన గజాననుడు అయ్యాడు.

వినాయకుడు భాద్రపద శుక్లచతుర్థీ మధ్యాహ్నసమయంలో అవతరించాడు. గణపతి విఘ్నాధిపతిగా అభిషిక్తుడైన తరువాత, దేవతలు "స్వామీ! మీకు ఇష్టమైన నైవేద్యం ఏమిటి?" అని అడగగా, ఆయన ఆవిరితో వండిన బియ్యపు నూకతో చేసిన కుడుములు (మోదకాలు) తనకు అత్యంత ప్రియమని తెలిపాడు. అప్పటి నుండి మోదకాలను నైవేద్యంగా సమర్పించే ఆచారం ప్రారంభమైంది. తరువాత కుబేరుడు నెయ్యితో చేసిన లడ్డూలను సమర్పించగా, "భక్తితో సమర్పించిన మోదకాలు అనగా, లడ్డూలు అయినా నేను స్వీకరిస్తాను" అని గణపతి అనుగ్రహించాడు. అలా మోదకాలు, లడ్డూలు అన్నీ ఆరగించిన తరువాత గణపతి శివపార్వతులకు నమస్కరించడానికి వెళ్ళగా, ఆయన పెద్ద బొజ్జను చూసి చంద్రుడు నవ్వాడు. అలా నవ్వడం వలన దృష్టిదోషం తగిలి, గణపతి పొట్ట పగిలి తిన్న మోదకాలు బయటకు వచ్చాయి. ఆగ్రహించిన పార్వతీదేవి, "నా కుమారుణ్ణి చూసి నవ్విన నిన్ను దర్శించినవారికి నీలాపనిందలు కలుగుగాక" అని చంద్రుణ్ణి శపించింది. అనంతరం తన కుమారుణ్ణి యథాప్రకారం పునర్జీవితుని చేసింది. అప్పుడు దేవతలందరూ, "అమ్మా! చంద్రుణ్ణి దర్శించకుండా ఉండలేము. మీ శాపం వల్ల లోకులు కష్టపడతారు. వారిని రక్షించు" అని ప్రార్థించారు. వారి ప్రార్థనతో ప్రసన్నురాలై వినాయకచతుర్థి రోజున గణపతిని పూజించి, ఆయన అవిర్భావకథను శ్రద్ధగా విని, కథాక్షతలను శిరస్సున ధరించిన వారికి నీలాపనిందలు, అభాండాలు కలుగవని వరం ప్రసాదించింది.

ఇలా ఉండగా ఒకసారి ద్వాపరయుగంలో, భాద్రపద శుక్ల చతుర్థి నాడు శ్రీకృష్ణుడు రుక్మిణీదేవిని పిలిచి, “రుక్మిణీ! ఈ రోజు చతుర్థి. చంద్రదర్శనం చేస్తే నీలాపనిందలు కలుగుతాయి. అందరూ వినాయకపూజ చేయండి, లేదా ఇళ్లలోనే ఉండండి” అన్నాడు. అప్పుడు రుక్మిణి, “అఖిలాండకోటిబ్రహ్మాండనాయకులైన మీకు నీలాపనిందలు ఏమిటి?”, అని ఆ మాటలను అంతగా పట్టించుకోలేదు. ఆనాటి సాయంకాలం శ్రీకృష్ణుడు రుక్మిణితో కలిసి పాలు పితకడానికి గోశాలకు వెళ్ళాడు. వెండి గిన్నె పెట్టుకుని పాలు పితుకుతుండగా, పాలల్లో చంద్రుని ప్రతిబింబం కనపడింది. అది చూసిన కృష్ణుడు, "అయ్యో! పాలల్లో చంద్రుడిని చూసాను, ఇప్పుడు నాకు ఏ నీలాపనింద వస్తుందో!" అని ఆందోళన చెందాడు. రుక్మిణి నవ్వి, "మీకేమీ కాదని” తేలికగా తీసుకుంది. కానీ, కృష్ణుడు చెప్పినట్టే మరుసటి రోజే ఆయనకు శ్యమంతకమణి విషయంలో పెద్ద అపనింద ఎదురైంది.

ద్వారకా నగరంలో సత్రాజిత్తు అనే సూర్యోపాసకుడు ఘోరతపస్సు చేయగా, సూర్యభగవానుడు అతనికి శ్యమంతకమణి ప్రసాదించాడు. ఆ మణిని రాత్రి తలక్రింద ఉంచుకుని నిద్రిస్తే, ప్రతి ఉదయం ఎనిమిది బారువుల బంగారం లభించేది. అది ఉన్నచోట అకాలమృత్యువు, దారిద్ర్యం ఉండవు. అయితే దానధర్మాలు చేయకుండా స్వార్థంతో వాడినవారికి అది

మృత్యుకారణమవుతుందని సూర్యుడు ఉపదేశించాడు. లోభియైన సత్రాజిత్తు ఆ మణిని మెడలో ధరించి ద్వారకలోకి రాగానే సూర్యునిలా ప్రకాశించాడు. ప్రజలు అతనిని దేవుడని భావించగా, శ్రీకృష్ణుడు, “ఇతడు సూర్యుడు కాదు; సూర్యప్రసాదమైన శ్యమంతకమణిని ధరించిన సత్రాజిత్తు” అని చెప్పాడు. అనంతరం, “ఈ మణి నీ వద్ద ఉండటం క్షేమం కాదు. ఉగ్రసేన మహారాజుకు సమర్పించు. దానధర్మాలు చేయాలి; లేకపోతే అపాయం కలుగుతుంది” అని హితవు పలికాడు. కానీ సత్రాజిత్తు ఆ మాటను తిరస్కరించడమే కాకుండా, కృష్ణుడు మణిని అపహరించాలని చూస్తున్నాడని అనుమానించసాగాడు.

ఒకరోజు సత్రాజిత్తు తన తమ్ముడు ప్రసేనునికి ఆ మణిని ఇచ్చాడు. ప్రసేనుడు దానిని ధరించి వేటకు వెళ్లగా, ఒక సింహం అతనిని చంపి మణిని తీసుకెళ్లింది. ఆ సింహాన్ని వేటకు వచ్చిన భల్లూకరాజు జాంబవంతుడు సంహరించి, మణిని తన గుహకు తీసుకెళ్లి తన ఇంట్లో బంతిలా వేలాడదీసాడు. ప్రసేనుడు కనిపించకపోవడంతో సత్రాజిత్తు, “కృష్ణుడే నా తమ్ముడిని చంపి మణిని అపహరించాడు” అని నింద వేసాడు. అప్పుడు శ్రీకృష్ణుడు, భాద్రపద శుక్ల చతుర్థినాడు చంద్రదర్శనం చేసినందువల్లే ఈ నింద వచ్చిందని చెప్పి కొందరు యాదవులతో కలిసి మణి జాడ వెతకడానికి అడవికి బయలుదేరాడు. మార్గమధ్యంలో ప్రసేనుని శవం, సింహం కాలి గుర్తులు, ఆపై ఎలుగుబంటి అడుగుజాడలను అనుసరించి ఒక భయంకరమైన గుహను చేరుకున్నాడు. "నేను వచ్చే వరకు వేచి ఉండండి" అని యాదవులకు చెప్పి కృష్ణుడు లోపలికి వెళ్ళాడు. గుహలో శ్యమంతకమణిని చూసి తీసుకోబోతుండగా దాసి కేక వేయడంతో జాంబవంతుడు వచ్చి శ్రీకృష్ణునితో ముష్టియుద్ధం ప్రారంభించాడు. ఆ యుద్ధం ఇరవై ఏడు రోజుల పాటు కొనసాగి, జాంబవంతుడు పూర్తిగా అలసిపోయాడు.

ఇదిలా ఉండగా, బయట యాదవులు కృష్ణుడు రాకపోవడంతో విచారించి రుక్మిణీదేవితో కలిసి విలపించారు. అప్పుడు నారదుడు వచ్చి, “విఘ్నేశ్వర పూజను నిర్లక్ష్యం చేసిన ఫలితమే ఈ కష్టం” అని చెప్పాడు. రుక్మిణీదేవి భక్తితో, “విఘ్నేశ్వరా! నా అపరాధాన్ని క్షమించు. నా స్వామి క్షేమంగా తిరిగి వస్తే నీ పూజను విధిగా చేస్తాను” అని ప్రార్థించింది. అదే సమయంలో యుద్ధంలో జాంబవంతుడు పూర్తిగా నీరసించగా, శ్రీకృష్ణుడు, “యుద్ధకాంక్ష తీరిందా?” అని అడిగాడు. వెంటనే జాంబవంతుడికి రామావతారంలోని సంఘటన గుర్తుకు వచ్చింది. “రామావతారంలో నీతో యుద్ధం చేసే వరం కోరగా, ద్వాపరంలో కృష్ణావతారంలో ఇరవై ఏడు రోజులు యుద్ధం చేస్తానని నీవే వరమిచ్చావు. నువ్వే రాముడు, నువ్వే కృష్ణుడు. నన్ను రక్షించు” అని శరణాగతి చేసాడు.

శ్రీకృష్ణుడు అతని శరీరాన్ని స్పృశించగానే యథాస్థితికి వచ్చింది. “ఇకపై ఇలాంటి వరాలు కోరకు” అని ఉపదేశించాడు. జాంబవంతుడు, “స్వామీ! నా సేవను స్వీకరించు. ఏమి కావాలో అడగండి అని అనగా, కృష్ణుడు, నాపై పడిన అపనింద తొలగించుకోవడానికి శ్యమంతకమణిని ఇమ్ము” అన్నాడు. వెంటనే జాంబవంతుడు మణితో పాటు తన కుమార్తె జాంబవతిని కూడా సమర్పించాడు. శ్రీకృష్ణుడు జాంబవతితో పాటు శ్యమంతకమణిని తీసుకుని సత్రాజిత్తు వద్దకు వచ్చి జరిగినదంతా వివరించాడు. తన తప్పు తెలుసుకున్న సత్రాజిత్తు, “భగవంతునిపై అభాండం వేసాను” అని పశ్చాత్తాపపడి, శమంతకమణితో పాటు తన కుమార్తె సత్యభామను కూడా సమర్పించాడు. అయితే శ్రీకృష్ణుడు, “ఈ మణి సూర్యభగవానుడు నీకే ప్రసాదించాడు; నీవే ఉంచుకో” అని మణిని తిరిగి ఇచ్చి, సత్యభామను మాత్రమే స్వీకరించాడు. అనంతరం భాద్రపద శుక్ల చతుర్థినాడు శ్రీకృష్ణుడు, రుక్మిణి, జాంబవతి, సత్యభామలు అందరూ కలిసి మహావైభవంగా శ్రీ విఘ్నేశ్వరుని పూజ నిర్వహించారు.

<u>ఫలశ్రుతి:</u> విఘ్నేశ్వరుని పూజించి, ఈ కథ వింటే ఎటువంటి దోషాలు ఉన్నా తొలగిపోతాయి, అభాండాల నుండి విముక్తి కలుగుతుంది. నీలాపనిందలు తొలగుతాయి. కథాక్షతలు శిరస్సున వేసుకుంటూ ఈ శ్లోకాన్ని చెప్పకోవాలి.

"సింహః ప్రసేన మవధీః సింహో జాంబవతాహతః | సుకుమారక మా రోదీ స్తవ హ్యేష శ్యమంతకః ||"

## భల్లాలవినాయక కథనం ( శ్రీ గణేశపురాణం - 22 వ అధ్యాయం)

## తన పూర్వుడైన దక్షుని చరిత్ర అంతా విశ్వామిత్రుడు భీమరాజుకు వివరించడం.

ఓ భీమరాజా! పూర్వం సింధుదేశంలో ప్రసిద్ధిచెందిన 'వల్లి' అనే నగరం ఉండేది. ఆ పట్టణంలో 'కల్యాణ సంజ్ఞికుడు" అనే పేరుగల ధనికుడైన వైశ్యుడుండేవాడు. దాత అవ్వడం వల్ల అడిగినవారందరికీ లేదనకుండా దానధర్మాలు చేసేవాడు. దేవబ్రాహ్మణభక్తిలో సాటిలేనివాడు. అతనికి ఇందుమతి అనే పేరుగల సౌందర్యవతి, మహాపతివ్రత అయిన భార్య ఉండేది. ఆ దంపతులకు గుణవంతుడూ, రూపవంతుడూ అయిన కుమారుడు జన్మించాడు. యథోచిత సంస్కారములు నిర్వర్తించి, పుత్రుని జననకాలంలో బ్రాహ్మణప్రీతి కోసం గోవుల్ని, రత్నమాణిక్యాల్ని అనేక దివ్యవస్త్రాల్ని దానం చేసాడు. జ్యోతిష్కులను సంప్రదించి ఆ పిల్లవాడికి భల్లాలుడు అని పేరుపెట్టాడు. ఆ పిల్లవాడు శుక్లపక్ష చంద్రుడిలా దినదిన ప్రవర్ధమానంగా ఎదిగాడు. బాల్యం నుంచే భగవద్భక్తి అతనికి సహజంగా అలవడింది. పూర్వపుణ్య విశేషం చేత గజాననుడి పట్ల అతనికి గాఢానురక్తి ఉండేది. ఇలా ఉండగా ఆ భల్లాలుడు తన తోటి బాలురతో కలసి ఒకరోజు అడవికి వెళ్ళాడు. అనేకరకాలైన ఆటలాడి, స్నానంచేసి ఒక నునుపైన రాతిని తీసుకుని, దానిని గణేశుడిగా భావించి ప్రాణపతిష్ఠ చేసాడు. శ్రద్ధగా గరికతో, పువ్వులతో అతడు, అతని మిత్రులు భక్తితో పూజించారు. అతని మిత్రులలో కొందరు ధ్యానం చేస్తూ గణేశనామాన్ని జపిస్తుంటే, మరికొందరు ఆనందంతో నాట్యం చేసారు. మరికొందరు మృదుమధురంగా పాడారు. కొందరు కట్టెలతోనూ, మామిడిచిగుళ్ళ తోరణాలతోనూ ఆ మూర్తికి ఒక చక్కని మంటపాన్ని ఏర్పాటుచేసారు. ఇలా ఆ బాలకులంతా చక్కని ప్రాకారాన్ని, దేవునికి మంటపాన్ని, ఆలయాన్నీకూడా అత్యంత శ్రద్ధాభక్తులతో నిర్మించారు. ఫలపుష్పాల్ని నైవెద్యంగా పెట్టి ధూపదీపాలతో ఆ మూర్తిని ఆరాధించారు! కొందరు పండితుల వేషంలో వేదాల్ని పురాణాల్ని ఉపదేశించి ఆనందించారు. ఇలా భగవంతుడి మీద భక్తితో ఆ పిల్లలు అన్నపానాలను సైతం మరిచిపోయారు.

ఇలా కొన్నిరోజులు గడిచాయి. ఆ పిల్లల తల్లిదండ్రులు ఒకనాడు ఆ కల్యాణవైశ్యునివద్దకు వచ్చి ఎంతో కోపంతో "మీ భల్లాలుణ్ణి నివారించు! తనతోపాటు మా పిల్లల్ని కూడా 'భుక్తి-ముక్తి' అంటూ పాడుచేస్తున్నాడు. అడవుల్లో తిరుగుతూ, వేళకు అన్నం, నీళ్ళూ కూడా తీసుకోకుండా మా పిల్లలు నీరసపడిపోయారు. సరిగ్గా వేళకు భోజనానికి కూడా ఇళ్ళకు రావటంలేదు! కనుక నువ్వే నీకొడుక్కి బుద్ధిచెప్పి అలా తీసుకువెళ్ళకుండా చెయ్యాలి. లేకపోతే మేమే వాణ్ణి కట్టేసి చావమోదుతాం! లేదా రాజుగారికి ఫిర్యాదుచేసి మిమ్మల్ని ఈ గ్రామం నుంచే వెళ్ళగొట్టిస్తాం!" అంటూ కఠినంగా పలికారు! ఇలా ఆ గ్రామస్థులాడిన తీవ్రమైన కఠినమైన మాటలకి బాధతో, రోషావేశంతో కల్యాణ సంజ్ఞికుడు వేగంగా తన కొడుకు, అతడి స్నేహితులు కలసి గణేశుని పూజచేస్తున్న అడవిలోకి వెళ్ళాడు. ఒకపెద్ద కట్టెతో బాలురు నిర్మించిన మందిరాన్ని, ప్రాకారాన్ని పడగొట్టేసాడు. భయంతో ఆ పిల్లలు నాలుగు వైపులకీ పరుగుతీసారు. ఆ సమయంలో భల్లాలుడు మాత్రం చెక్కు చెదరకుండా స్థిరంగా కూర్చున్నాడు.

గ్రామస్థులు నిందించడం వల్ల అప్పటికే కోపంతో పిచ్చివాడైన ఆతడి తండ్రి కల్యాణవైశ్యుడు మాత్రం కోపంతో అతని చేతిని గట్టిగా పట్టుకుని నెత్తురుకారేలా కఱ్ఱతో కొట్టాడు. అక్కడ వాళ్ళు పూజచేస్తున్న సిందూరవర్ణంలో ఉన్న గజాననుడి విగ్రహాన్నికూడా పీకి పారవేసాడు. పాలుగారే అతని లేత శరీరం రక్తం కారి, మోదుగపువ్వు రంగుతో ఎఱ్ఱగా మారిపోయింది. తన కొడుకుని తీగెలతో, తాళ్ళతో కట్టేసి "ఒరేయ్! నిన్నిప్పుడు నీ దేవుడే రక్షించాలి! అతడే నీకు అన్నం పెట్టి నీ ఆకలి తీర్చాలి. చూద్దాం ఏం చేస్తాడో? ఒకవేళ పొరపాటున ఇంటికి వచ్చావా, చచ్చావే !" అంటూ కోపావేశంతో ఇంటికి వెళ్ళిపోయాడు. ఈ కథా విధానాన్ని భీమరాజుకు వినిపిస్తున్న విశ్వామిత్రుడు ఇలా కొనసాగించాడు. ఓ రాజా! ఈ విధంగా అతడిలో కోపమనే పెద్దపులి వివేకమనే కుందేటిని కబళించడంతో ఆ వర్తకుడు చెడ్డపని అనే జంకు కూడా లేకుండ తన ఇష్టం వచ్చినట్టు చేసి ఇంటికి వెళ్ళిపోయాడు. భల్లాలుడు మాత్రం గణేశుడిని భక్తితో స్మరిస్తూ మనస్సులో ఇలా అనుకున్నాడు. 'స్వామీ! ఓ జగత్ప్రభూ! దుష్టశిక్షణ నీకు వెన్నతో పెట్టిన విద్య గదా! విఘ్నాలను, దుష్టులను నశింపచేయడం వల్లనే నీకు విఘ్నహరుడనే కీర్తి జగత్తులో ప్రఖ్యాతమైంది! ఓ దేవా! భూమిని మోసే శేషుడు ఆ పనిని వదలవచ్చు గాక! సముద్రాలను ఎండిపోయేలా చేసే సూర్యుడు తన కిరణాలలోని తీవ్రమైన వేడిని వదలవచ్చు గాక! అలానే అగ్ని తన వేడిమిని కోల్పోవచ్చు గాక, కానీ నీవు నీ నిజభక్తులను ఎప్పుడూ విడిచిపెట్టవు అని వేదాలు చెపుతున్నాయి గదా! నువ్వు ఇంత జరిగినా చూస్తూ ఊరుకుంటావా?' అని ఏడుస్తూ తన తండ్రిని ఇలా శపించాడు.

'నేను ఎంతగానో శ్రద్ధాభక్తులతో శ్రమించి కట్టిన ఈ ఆలయాన్ని పాడుచేసి తీరని దైవద్రోహం చేసినవాడు, గణేశుని విగ్రహాన్ని విసరివేసినవాడు పాపాత్ముడైన, నా తండ్రి గుడ్డివాడు, పొట్టివాడు, చెవిటివాడు, మూగవాడు అయిపోవాలి' అని శపించాడు. ఆ పరమదయాళువైన గజాననుని పాదాలనే ధ్యానిస్తూ, ఈ అరణ్యంలోనే ప్రాణం విడుస్తాను! నా తండ్రి కఱ్ఱతో మోదుతున్నప్పుడే నా దేహాన్ని ఆ దేవదేవునికి అర్పించాను!' అంటూ ఉండగా గణేశుడు ప్రత్యక్షమయ్యాడు. భల్లాలుడి శరీరంపైన గాయాలు రక్తస్రావమూ ఆశ్చర్యంగా మటుమాయమయ్యాయి! శరీరం దివ్యదేహంగా మారింది! అప్పుడు అతడు తన శ్రద్ధాభక్తులనే మాటలుగా చేసి ఇలా కీర్తించాడు.

## భల్లాలుడు గజాననుని స్తుతించుట

శ్రీ గణేశ పురాణం లో భల్లాలుడు గణేశుడు ప్రత్యక్షమైనప్పుడు చేసిన గణేశస్తుతి.

శ్లో : త్వమేవ మాతాసి పితాసి బంధుః | త్వమేవ కర్తాసి చరాచరస్య |
నిర్మాసి దుష్టాంశ్చ ఖలాంశ్చ సాధూన్ | యోనౌ వియోనౌ వినియుంక్ష్యథాపి||

శ్లో : త్వమేవ దిక్చక్ర నభో ధరాబ్ధి | గిరీంద్ర కాలానల వాయురూపః |
రవీందు తారా గ్రహ లోకపాలవర్గః | ఇంద్రియార్థః ఔషధి ధాతురూపః ||

అది విని భల్లాలుణ్ణి ప్రేమతో లేవనెత్తి, గజాననుడు ఆలింగనం చేసుకుని, "ఓ భల్లాలా! నీ భక్తికి ఎంతో సంతోషించాను", అన్నాడు. "ఓ గణేశా! నీ పాదాలపై అంతులేని దృఢభక్తిని నాకు సర్వదా ప్రసాదించు! నీవీ క్షేత్రంలో వెలసి సకల ప్రజలకూ విఘ్నాల్ని పారద్రోలి అనుగ్రహించు!" అంటూ ప్రార్థించాడు. ఆ ప్రార్థనకు భక్తవత్సలుడైన గజాననుడిలా అన్నాడు. "నీ పేరు ముందుగానూ, నా పేరు తరువాత కలిగి లోకంలో భల్లాల వినాయకుడన్న పేర ఈ క్షేత్రంలో [పాలి, మహారాష్ట్ర] స్థిరంగా వెలుస్తాను! నీకు ఎప్పుడూ నా యందు దృఢభక్తి ఉండే వరాన్ని ఇస్తున్నాను. ఈ క్షేత్రాన్ని, భల్లాలుని చరిత్రను భాద్రపద శుక్లచతుర్థినాడు తలచుకున్నవారికి

అన్ని కోరికలు తీరుస్తాను! అంటూ వరాలను అనుగ్రహించి గజాననుడు మాయమయ్యాడు. ఆ తరువాత ఆ భల్లాలుడు వేదవిదులైన బ్రాహ్మణోత్తముల ఆధ్వర్యవంలో వినాయకుడిని ప్రతిష్ఠించి సర్వాంగ సుందరమైన మందిరాన్ని కూడా నిర్మించాడు!" గణేశపురాణ ప్రవచనం చేసాడు. గణపతి దీక్షలను భక్తులకు ఇప్పించాడు. అంటూ విశ్వామిత్రుడిలా అన్నాడు. "ఓ రాజా! నీ అభీష్టం మేరకు భల్లాలవినాయకుని చరిత్రనూ యావత్తూ వినిపించాను. పరమపావనమూ, శుభకరమూ అయిన ఈ కథను శ్రద్ధాభక్తులతో విన్నవారు పాపాలన్నిటి నుండీ విముక్తులై, తాము కోరుకున్నవాటిని తప్పక పొందుతారు!"

ఇది శ్రీ గణేశపురాణం (22 వ అధ్యాయం) ఉపాసనాఖండంలోని 'భల్లాలవినాయక కథనం'

## పునః పూజాం కరిష్యే

ఛత్రమాచ్ఛాదయామి, చామరం వీజయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి, ఆందోళికానారోహయామి, అశ్వానారోహయామి, గజానారోహయామి, సమస్త రాజోపచార, దేవోపచార, భక్త్యుపచార, శక్త్యుపచార, మంత్రోపచార, తంత్రోపచార పూజాస్సమర్పయామి

శ్లో || యస్యస్మృత్యాచ నా మోక్త్యా తపః పూజాక్రియాదిషు | న్యూనం సంపూర్ణతాం యాతిసద్యో వందే గణాధిపమ్ ||

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప | యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తు తే ||

ఓం శాంతిః శాంతిః శాంతిః ||

పూజా కాలే మధ్యే మంత్ర-తంత్ర-స్వర-వర్ణ న్యూనాతిరిక్త లోప దోష ప్రాయశ్చిత్తార్థం నామత్రయ మహామంత్ర జపం కరిష్యే ||

ఓం అచ్యుతాయ నమః | ఓం అనంతాయ నమః | ఓం గోవిందాయ నమః ||

ఓం అచ్యుతాయ నమః | ఓం అనంతాయ నమః | ఓం గోవిందాయ నమః ||

ఓం అచ్యుతాయ నమః | ఓం అనంతాయ నమః | ఓం గోవిందాయ నమః ||

ఓం అచ్యుతానంత గోవిందేభ్యో నమో నమః ||

## ఉద్వాసనం :

మంత్రం: ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ తేహనాకం మహిమానస్సచంతే యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః

శ్లో || గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థానం పరమేశ్వర | యత్ర బ్రహ్మాదయో దేవాస్తత్ర గచ్ఛ గణాధిప ||

శ్రీ మహాగణాధిపతయే నమః యథాస్థానం ప్రవేశయామి || శోభనార్థే క్షేమాయ పునరాగమనాయ చ ||

ఓం శాంతిః శాంతిః శాంతిః ||

సర్వం శ్రీ సిద్ధివినాయక దివ్యచరణారవిందార్పణమస్తు

లోకాః సమస్తాః సుఖినోభవంతు